**తెలంగాణ ప్రభుత్వం**

**సంక్షిప్తం**

వ్యవసాయ మరియు సహకార శాఖ – రైతుభరోసా పథకం–2025– మార్గదర్శకాల జారీ.

---

**వ్యవసాయ మరియు సహకార (వ్యవసాయ-II) శాఖ**

జి.ఓ.ఆర్‌టి.నెం.18 తేది:10-01-2025

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా చేయుటకు కట్టుబడి ఉంది. తెలంగాణ రాష్ట్ర రైతులకు పంట పెట్టుబడి సహాయాన్ని అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడంతో పాటు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఆచరించడానికి మరియు అవసరమైన వనరులను సేకరించడానికి వీలు కల్పించవచ్చు. ఇది రాష్ట్రంలో గ్రామీణ అభివృద్ధికి మరియు ఆహార భద్రతకు కూడా తోడ్పడుతుంది. అంతేకాకుండా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

2. ఇందుకోసం, తెలంగాణ ప్రభుత్వం “రైతుభరోసా” పథకాన్ని అమలుచేయడానికి నిర్ణయించింది. ఈ పథకం జనవరి 26, 2025 నుండి అమలు చేయబడుతుంది.

3. రైతుభరోసా పథకంలోని ముఖ్యాంశాలు:

3.1 రైతుభరోసా పథకం కింద పంట పెట్టుబడి సహాయాన్ని సంవత్సరానికి ఎకరాకు రూ.12,000 కు పెంచబడింది.

3.2 భూభారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా పట్టాదారులకు రైతుభరోసా సహాయం అందించాలి. ఇందులో వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతుభరోసా నుండి తొలగించాలి.

3.3 ROFR పట్టాదారులు కూడా రైతుభరోసాకి అర్హులు.

3.4 RBI నిర్వహించే DBT పద్ధతిలో రైతుభరోసా సహాయం రైతుల ఖాతాలో జమ చేయాలి.

3.5 రైతుభరోసా పథకం వ్యవసాయశాఖ సంచాలకులు, తెలంగాణ ప్రభుత్వం వారు అమలు చేస్తారు.

3.6 National Informatics Centre (NIC), హైదరాబాద్ వారు ఈ పథకానికి IT భాగస్వామిగా బాధ్యతలు నిర్వహిస్తారు.

(పేజి 2 ని చూడండి)

3.7 జిల్లా కలెక్టర్లు తమ జిల్లాకు సంబంధించిన పథకం అమలు మరియు ఫిర్యాదుల పరిష్కరణ కోసం బాధ్యులుగా ఉంటారు.

4. వ్యవసాయశాఖ సంచాలకుల వారు తగు చర్యలు తీసుకోవాలి.

5. ఈ ఉత్తర్వు ఆర్థిక శాఖ వారి ఆమోదము సంఖ్య 2909660-A/06/A1/EBS.II/2025, తేదీ 10.01.2025 తో జారీ చేయడమైనది.

**(తెలంగాణ గవర్నరు గారి ఉత్తర్వు మేరకు, వారి పేరిట)**

యం.రఘునందన్ రావు

ఏపిసి మరియు ప్రభుత్వ కార్యదర్శి.

సంచాలకులు, వ్యవసాయశాఖ, తెలంగాణ, హైదరాబాద్ వారికి

**ప్రతులు**

అకౌంటెంట్ జనరల్, తెలంగాణ, హైదరాబాద్ వారికి

రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కలెక్టర్లు

రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా వ్యవసాయ అధికారులు

చెల్లింపు మరియు ఖాతాల అధికారి, హైదరాబాద్ వారికి

గౌరవ ముఖ్యమంత్రి గారి ముఖ్య కార్యదర్శి వారికి

గౌరవ ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక శాఖ) గారి ఆంతరంగిక కార్యదర్శి వారికి

గౌరవ వ్యవసాయశాఖ మంత్రి గారి ఓ.యస్.డి వారికి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి ఆంతరంగిక కార్యదర్శి వారికి

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ గారి ఆంతరంగిక కార్యదర్శి వారికి

ఏపిసి మరియు ప్రభుత్వ కార్యదర్శి, వ్యవసాయశాఖ గారి ఆంతరంగిక కార్యదర్శి వారికి

ఆర్థిక (ఇ.బి.యస్ -II) శాఖ

స్టాక్ ఫైల్ / స్పేర్ కాపీలు

**// ఉత్తర్వు మేరకు పంపడమైనది //**

విభాగ అధికారి